చిత్రసీమ

డిసెంబర్‌లో రౌడీ ఎంట్రీ..

విజయ్ దేవరకొండ బిగ్ ప్లాన్!



టాలీవుడ్ స్టార్ హీరో విజయ్ దేవరకొండ, కీర్తి సురేష్ ప్రధాన పాత్రల్లో నటిస్తున్న తాజా చిత్రం రౌడీ జనార్దన్. రవి కిరణ్ కోలా దర్శకత్వంలో ఎంతో ప్రతిష్టాత్మకంగా తెరకెక్కుతున్న ఈ చిత్రాన్ని అగ్ర నిర్మాత దిల్ రాజు భారీ బడ్జెట్‌తో నిర్మిస్తున్నారు. క్రేజీ కాంబినేషన్‌లో వస్తున్న ఈ సినిమాపై ఇప్పటికే ఇండస్ట్రీలోనూ, ప్రేక్షకుల్లోనూ భారీ అంచనాలు నెలకొన్నాయి. ప్రస్తుతం ఫిల్మ్ నగర్ సర్కిల్స్‌లో వినిపిస్తున్న సమాచారం ప్రకారం ఈ చిత్రాన్ని డిసెంబర్ నెలలోనే థియేటర్లలోకి తీసుకురావాలని చిత్రబృందం గట్టిగా భావిస్తోందట. ఒకవేళ ఇదే ప్లాన్ ఖరారైతే... పండగ సీజన్ కావడంతో బాక్స్ ఆఫీస్ వద్ద రౌడీ జనార్దన్ కలెక్షన్ల పరంగా అద్భుతమైన వసూళ్లను సాధించే అవకాశం ఉంది. థియేట్రికల్ రన్‌కు ఈ డిసెంబర్ విందో ఎంతగానో కలిసి వస్తుందని మేకర్స్ అంచనా వేస్తున్నారు. ఒకవేళ రౌడీ జనార్దన్ డిసెంబర్ నెలలో విడుదలైతే, బాక్స్ ఆఫీస్ వద్ద దీనికి కొన్ని ఆసక్తికరమైన సినిమాలు పోటీగా నిలిచే అవకాశం ఉంది. డిసెంబర్ రేసులో పురాణాల నేపథ్యంలో తెరకెక్కుతున్న మైథలాజికల్ చిత్రం మహావతార్ పరశురామ్ యానిమేటెడ్ సంచలనం తెలుగు డబ్బింగ్ రూపంలో థియేటర్లలోకి రాబోతోంది. అలాగే బాలీవుడ్ నుండి భారీ అంచనాలతో వస్తున్న తుంబాడ్ 2 సినిమా డిసెంబర్ 3న విడుదల కానుంది. ఈ చిత్రాల రిలీజ్ తేదీలతో క్లాష్ లేకుండా విజయ్ దేవరకొండ సినిమా రానుందని సమాచారం.

దివి రాయల్ లుక్

- సోషల్ మీడియా షేక్!
- సంప్రదాయ డ్రెస్ లోనూ అందాల విందు

బిగ్‌బాస్ బ్యూటీ, టాలెంటెడ్ యాక్ట్రెస్ దివి వద్త్యా సోషల్ మీడియాలో సరికొత్త ఫొటో షూట్‌తో సెన్సేషన్ క్రియేట్ చేసింది. వైబ్రంట్ పర్పుల్ కలర్ లెహంగా చోళీలో దేవకన్యలా మెరిసిపోతూ కుర్రాళ్ల గుండెల్లో రైళ్లు పరిగెత్తించింది. 'రఫ్ అయినా నువ్వు .. టఫ్ అయి నా నేను .. మిక్స్ అయ్యే కాలం వచ్చిందిలే' అంటూ ఇన్‌స్టాగ్రామ్‌లో ఆమె పెట్టిన క్రేజీ క్యాప్షన్, షేర్ చేసిన గ్లామరస్ ఫొటోలు ఇప్పుడు నెట్టింట తెగ వైరల్ అవుతున్నాయి . ఈ ఫొటోషూట్ కోసం దివి డిజైనర్ పర్పుల్ లెహంగాను ఎంచుకుంది. ఆమె వేసుకున్న బ్లౌజ్‌పై అద్భుతమైన ఫ్లోరల్ ఎంబ్రాయిడరీతో పాటు మధ్యలో నెమలి మోటిఫ్ డిజైన్ ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది. ఇక దీనికి మ్యాచింగ్ లావెండర్ పర్పుల్ స్కర్ట్, హెవీ గోల్డ్ చోకర్ నెక్లెస్, పెద్ద జుంకాలు, సాంప్రదాయ గాజులతో దివి రాయల్ లుక్‌లో అదరగొట్టేసింది. ఈ ట్రెడిషనల్ మేకోవర్ ఆమె అందాన్ని మరింత పెంచేసింది.

మేకప్ లేకుండానే మ్యాజిక్..

అనుపమ స్టైలిష్ షాట్స్ షేర్!

ఒకప్పుడు కూడా సోషల్ మీడియా అందుబాటులో ఉండేది. కానీ ఇప్పుడు ఉన్న పాపులారిటీ అప్పుడు లేదనే చెప్పాలి. సోషల్ మీడియా వాడకం విపరీతంగా పెరిగిపోయిన నేపథ్యంలో సెలబ్రిటీలు ఏ చిన్న విషయాన్నైనా సరే ఇట్టే సోషల్ మీడియా ఖాతాల ద్వారా షేర్ చేస్తూ అభిమానులకు చేరువవుతున్నారు. ఈ క్రమంలోనే తన అందాలతో ఆకట్టుకునే అనుపమ పరమేశ్వరన్ ఇప్పుడు ఆఫ్ కట్ వైట్ డ్రెస్ లో కనిపించి అభిమానులను సర్ప్రైజ్ చేసింది. మేకప్ లేకుండా స్టైలిష్ గా దిగిన ఫోటోలు అందర్ని ఆకట్టుకుంటున్నాయి.. ఇక ఈ ఫోటోలలో ఈమె ఇచ్చిన స్టైల్ అభిమానుల హృదయాలను తాకుతున్నాయి అనడంలో సందేహం లేదు. అలా చక్కటి చిరునవ్వుతో కనిపించి అందరి దృష్టిని ఒక్కసారిగా ఆకట్టుకుంది అనుపమ పరమేశ్వరన్. ప్రస్తుతం అనుపమ ఇంస్టాగ్రామ్ వేదికగా షేర్ చేసిన ఈ ఫోటోలు సోషల్ మీడియాలో వైరల్ గా మారుతున్నాయి.

గ్రాఫిక్స్‌కు గుడ్‌బై..

- నిజమైన రాక్షసుడిని సృష్టించిన క్రిస్టోఫర్ నోలన్!
- డీ ఒడిస్సీ పేరుతో నోలన్ కొత్త మూవీ

ఒంటి కన్ను రాక్షసుడు లేదా ఏకనేత్ర రాక్షసుడు అనగానే మనకు చిన్నప్పుడు చదువుకున్న చందమామ, బాలమిత్ర కథల పుస్తకాల్లోని బేతాళ, భట్టి విక్రమార్క కథలు గుర్తుకువస్తాయి. విక్రమార్కుడు తన అపారమైన ధైర్యసాహసాలతో భట్టి అందించే యుక్తులతో ఆ రాక్షసులను ఓడించి ప్రజలను రక్షించేవాడు. ఇలాంటి కథలు భారతీయ పురాణ, జానపద కథల్లో నిక్షిప్తమైన నిధులు. కేవలం భారతీయ కథల్లోనే కాకుండా గ్రీక్ పురాణాల్లోనూ ఈ ఒంటి కన్ను రాక్షసుడి ప్రస్తావన ఉంది. ఇప్పుడు అదే రూపాన్ని హాలీవుడ్ దిగ్గజ దర్శకుడు క్రిస్టోఫర్ నోలన్ తెరపైకి తీసుకువస్తున్నారు. ప్రఖ్యాత రచయిత హోమర్ రాసిన పురాతన గ్రీక్ పురాణ కావ్యం ఆధారంగా ఆయన తెరకెక్కిస్తున్న మైథలాజికల్ ఎపిక్ యాక్షన్ డ్రామా ది ఒడిస్సీ చిత్రంపై ఇప్పటికే ప్రపంచవ్యాప్తంగా భారీ అంచనాలు ఉన్నాయి. ఈ సినిమాలో నోలన్ తన కెరీర్‌లోనే అత్యంత భారీ, భీతి గొలిపే ఒక విజువల్ హారర్ నైట్‌మేర్‌గా ఈ ఒంటి కన్ను రాక్షసుడి (సైక్లాప్స్ పాలిఫెమస్) సీక్వెన్స్‌ను ప్లాన్ చేశారు. సాధారణంగా నేటితరం దర్శకులు ఇలాంటి భారీ రాక్షస పాత్రలను సృష్టించడానికి పూర్తిగా కంప్యూటర్ గ్రాఫిక్స్ (సీజీఐ) లేదా గ్రీన్ మ్యాట్‌లను ఆశ్రయిస్తుంటారు. కానీ నోలన్ దీనికి భిన్నంగా ఎలాంటి కార్టూన్ లు లేదా గ్రాఫిక్స్ ఫీల్ లేకుండా నిజ జీవితంలో ఆ రాక్షసుడు ఎదురైతే ఎంత భయంకరంగా ఉంటుందో ప్రేక్షకులకు చూపించాలనుకున్నారు. ఇందుకోసం ఆయన ఏకంగా 60 అడుగుల భారీ మెకానికల్ అంత్రోపామార్ఫిక్ పపెట్‌ను (యాంత్రిక బొమ్మ) నేరుగా సెట్‌లోనే నిర్మించి ఒక అరుదైన రికార్డు సృష్టించారు. ముఖంపై పెద్దగాయాలు, అసమానమైన రూపంతో భయం గొలిపేలా ఉన్న ఈ రాక్షసుడి కదలికలను చిత్రీకరించారు. దీనిని ఇంటర్‌స్టెల్లార్ సినిమాలో రోబోకు వాయిస్ అండ్ ఆపరేషన్ అందించిన బిల్ ఇర్విన్ పర్యవేక్షించడం విశేషం.

గ్లామర్ ఓవర్‌డోస్

- ఆలయా కొత్త ఫొటో మాట్
- ఒక్క పోజ్‌తో సోషల్ మీడియా ఫైర్!

బాలీవుడ్ యంగ్ అండ్ గ్లామరస్ బ్యూటీ ఆలయ ఎఫ్ సోషల్ మీడియా పోస్ట్ ఇంటర్నెట్‌లో విపరీతమైన చర్చకు దారితీసింది. హ్యాపీ సండే అంటూ డెనిమ్ అవుట్‌ఫిట్‌లో ఉన్న గ్లామరస్ ఫొటోలను షేర్ చేయగానే కొద్దిసేపట్లోనే వైరల్‌గా మారాయి. అయితే ఈ ఫొటోల్లో యంగ్ బ్యూటీ కూర్చున్న పోజ్ పై నెటిజన్లు తీవ్ర అభ్యంతరం వ్యక్తం చేస్తూ నెగెటివ్ కామెంట్లతో ట్రోలింగ్ ప్రారంభించారు. ఈ ఫొటోషూట్‌లో ఆలయ ఎఫ్ బోల్డ్ లుక్‌లో టీజ్ చేస్తోందని కొందరు నెటిజన్లు పరిధులు దాటి కామెంట్లు పెట్టారు. ఫేమ్ కోసం ఇలాంటి పోజులు అవసరమా?, ఇలాంటి సిట్టింగ్ పోజ్ అస్సలు బాగాలేదు..చాలా అసభ్యకరంగా ఉంది' అంటూ తీవ్రంగా విమర్శించారు. మరికొందరైతే ఈ ఫొటోలను ఉద్దేశించి 'ఇదొక టిపికల్ ఫెమినిస్ట్ ధోరణి.. కెరీర్‌లో ఆఫర్లు లేనప్పుడు ఇలాంటి ఫొటోషూట్లతో ఇంటర్నెట్‌ను బ్రేక్ చేయాలని చూస్తున్నారు' అంటూ ఆరోపణలు గుప్పించారు.అయితే ఈ ఆన్‌లైన్ ట్రోలింగ్‌పై ఆలయ అభిమానులు, సాధారణ నెటిజనం గట్టిగానే స్పందించారు. నెగెటివ్ కామెంట్లు చేసే వారి ఆలోచన విధానాన్ని తప్పబడుతూ.. ఈ ఫొటోల్లో ఎలాంటి అసభ్యత లేదని, ఇదొక స్టైలిష్ క్లాసీ ఫొటోషూట్ మాత్రమేనని మద్దతుగా నిలిచారు. ఆలయ చాలా స్టన్నింగ్‌గా, గ్లామరస్‌గా ఉంది అని ప్రశంసిస్తూ.. ట్రోలర్స్ చేసే చెత్త కామెంట్లను లైట్ తీసుకోవాలని తమ ఆరాధ్యదేవతకు సూచిస్తున్నారు. ఏదేమైనా ఈ గ్లామరస్ ఫొటోషూట్ చుట్టూ జరుగుతున్న సోషల్ మీడియా డిబేట్ ప్రస్తుతం బాలీవుడ్ సర్కిల్స్‌లో హాట్ టాపిక్‌గా మారింది.